

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

మంగళవారం

27 అక్టోబర్ 2026



కాకతీయ వారసత్వ ఛాయాచిత్ర పుస్తకావిష్కరణలో వనపర్తి ఫోటోగ్రాఫర్‌కు గుర్తింపు

మిగతా 12లో..





- 'రంగుల కాంతి' చిత్రానికి ప్రత్యేక ప్రశంసా పురస్కారం


వనపర్తి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మాదాపూర్‌లోని రాష్ట్ర కళా ప్రదర్శనశాలలో నిర్వహించిన ఛాయాచిత్ర పుస్తకావిష్కరణ, పురస్కారాల ప్రదానోత్సవంలో వనపర్తికి చెందిన ఫోటోగ్రాఫర్ ఎస్.వి. రమేష్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆయన చిత్రీకరించిన **'రంగుల కాంతి'** ఛాయాచిత్రానికి ప్రత్యేక ప్రశంసా పురస్కారం అందించారు.

కాకతీయుల చారిత్రక వారసత్వ సంపద, శిల్పకళా వైభవం, చారిత్రక కట్టడాలను ఛాయాచిత్రాల ద్వారా భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రూపొందించిన 'కాలంలో పదిలమైన కాకతీయ వారసత్వం' పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర కళా ప్రదర్శనశాల సంచాలకురాలు డాక్టర్ కె. లక్ష్మి, తెలంగాణ బీసీ అధ్యయన కేంద్రం సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అకాడమీ నిర్వహించిన త్రైమాసిక ఛాయాచిత్ర పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను సత్కరించి పురస్కారాలు అందజేశారు.



'రంగుల కాంతి' చిత్రానికి పురస్కారం...

వనపర్తి పట్టణంలోని నవీన ఫోటో పార్లర్‌కు చెందిన ఎస్.వి. రమేష్ 2024లో నిర్వహించిన మూడో త్రైమాసిక ఛాయాచిత్ర పోటీలో పాల్గొన్నారు. ప్రకృతి దృశ్యాలు అనే అంశంపై నిర్వహించిన పోటీలో ఆయన చిత్రీకరించిన 'రంగుల



ఫైళ్ల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

- రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- కలెక్టరేట్ రికార్డు రూమ్, 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఆకస్మిక తనిఖీలు

మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): కలెక్టరేట్‌లో ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రికార్డు రూమ్‌తో పాటు 'హెచ్', 'ఏ' సెక్షన్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ, ఫైళ్ల కదలిక, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్ల నమోదును పరిశీలించారు. కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని రికార్డు రూమ్‌ను సందర్శించిన కలెక్టర్ రికార్డుల భద్రత, వర్గీకరణ, నిర్వహణ తీరును తనిఖీ చేశారు. రికార్డులను క్రమపద్ధతిలో భద్రపరచాలని, అవసరమైన సమయంలో సంబంధిత దస్త్రాలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.



అనంతరం 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఫైళ్ల కదలికలను పరిశీలించి, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్లలో నమోదైన వివరాలను తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు, వివిధ అంశాలకు సంబంధించిన ఫైళ్ల పరిష్కారంలో అనుసరిస్తున్న విధానాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తులు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫైల్ కదలికను సక్రమంగా నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల,కలెక్టరేట్ ఏ .ఓ.సువర్ణ రాజ్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.





మిగతా 12లో..

నా రూటే సపరేటు

- నాది ఉన్నత సామాజికవర్గం
- నాకు తెలియకుండా ఒక బిల్లు క్లియర్ కావొద్దు
- ఇది ఒక మండల స్థాయి అధికారి నిర్వాకం

శివ్వంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఒక మండల స్థాయి అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ, గ్రామాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకార అందిస్తూ, మండలంలోని ప్రజాప్రతినిధులు, కిందిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులను గ్రామాల అభివృద్ధిలో కలుపుకు వెళ్లాల్సింది పోయి ఇష్ట రీతిన వ్యవహరిస్తూ, ఇతర అధికారుల గౌరవాన్ని తగ్గించే విధంగా ప్రవర్తిస్తున్నడని అంటున్నారు. మండల ప్రజా పరిషత్ లో ఒక ముఖ్య మండల స్థాయి అధికారి తన కింది స్థాయిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఇక్కడ విధులు నిర్వహించడానికి మండలంలో ఖాళీగా ఉన్న స్థానాలకు విధులు నిర్వహించడానికి ఆయా గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ఎవరు ముందుకు రావడం లేదని తెలుస్తున్నది. ఆ అధికారి తన సామాజిక వర్గానికి చెందిన పంచాయతీ కార్యదర్శులతో ఒకరకంగా, ఇతర సామాజిక వర్గాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో మరోరకంగానూ వ్యవహరిస్తుండడంపై పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నారు. అతడు తన అధికార దర్పాన్ని వినియోగిస్తూ, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ఆర్థిక

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి: ఎంపి డికె అరుణ

- రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం



కృష్ణ, అక్టోబర్ 26 (జనంసాక్షి): కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతున్నదని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డికే అరుణ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మురహరిదొడ్డిలో పది లక్షలతో నిర్మించిన మహిళ సంఘం భవనాన్ని ఎంపి డీకే అరుణ ప్రారంబించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పిఎచ్ సి సెంటర్ ను, మహిళ సంఘం భవనాన్ని ప్రారంభించుకోవడం పట్ల అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణా మండల కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఉండ టం వల్ల వైద్య సేవలకు ఎక్కువగా, కర్ణాటక రాష్ట్రానికి వెళ్తుంటారన్నారు.ఆ ఇబ్బందులు లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే ఆరోగ్య సేవలు ప్రారంభించాలన్నారు.

జిల్లా వైద్య అధికారులు ప్రత్యేక చొరవ చూపి నిరంతరం సేవలు అందేలా చూడాలనీ ఆదేశించారు. జిల్లాలో పిఎచ్ సి,సి ఎచ్ సి అవసరాన్ని బట్టీ కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించడం జరిగిందన్నారు.విద్య, వైద్యానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టివేశాయనీ విమర్శించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం సహకారం తోనేనని పునరుద్ఘాటించారు. కేంద్రం సహకారం లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకు వేసే పరిస్థితి లేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి రెండు రెట్లు ముందుకు పోతుందన్నారు. కానీ పిఎచ్‌సి ప్రారంభోత్సవంలో మంత్రి వాకిటి శ్రీహరి వస్తారని అనుకున్నాను... కానీ రాలేదనీ..!! మక్తల్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కావాలని, ఒక్క సారి కూడా మంత్రి శ్రీహరి అడగలేదనీ, సంప్రదించ లేదనీ అభివృద్ధిలో కలిసి రావడం లేదని దాంతో అభివృద్ధి. ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. కలసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందనీ అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం కలసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నవారు ముందుకు వస్తె కలసి అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ఓ డా.జయ్ చంద్రమోహన్, డిప్యూటీ డీఎం హెచ్ఓ: డాక్టర్ సిద్దప్ప, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్: డాక్టర్ కట్టా లక్ష్మీకాంత్, టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్: డాక్టర్ సత్య ప్రకాష్ రెడ్డి, ఎంసీహెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్: డాక్టర్ కిష్టమ్మ, డీపీఓ: బిక్షాపాటిల్, డీపీసీఓ: విజయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. జామ్‌రాజ్, మెడికల్ ఆఫీసర్: డాక్టర్ అఫ్రోజ్ పాషా,డి ఎం ఎచ్ ఓ శ్రీనివాస్, బీజేపీ నాయకులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్, జిల్లా బీజేపీ నాయకులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి,బలరాం రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్, తిరుపతి రెడ్డి,బీజేపీ నాయకులు లలిత,మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మజ్జిగ సురేష్ మాజీ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు, దండు రాఘవేంద్ర, హుస్సేన్ పప్ప, గురుజాల శివరాజ్ పటేల్, మక్తల్ కౌన్సిలర్ రాజశేఖర్,సర్పంచ్ నాగేందర్, బీజేపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

- దళారులకు ధాన్యం విక్రయించవద్దు..
- సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం



కోహెడ, అక్టోబర్ 26 (జనంసాక్షి): రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సోమవారం కోహెడ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దళారులు ముందస్తుగా డబ్బులు ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత చెల్లింపులు చేయకుండా మోసం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే 48 గంటల్లో నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటికే 136 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యాన్ని విక్రయించే ముందు రైతులు తాలు తొలగించాలని సూచించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పనులపై మాట్లాడుతూ, భూసేకరణ వేగంగా జరుగుతోందని, 2027లో సాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. భూసేకరణకు రైతులు సహకరించాలని కోరారు. నీటి లభ్యత, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వచ్చే సీజన్‌లో వరి సాగుపై రైతులు ఆలోచించాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జి పాయింట్లు, ఫామ్ కుంటలు, ఊరుకుంటలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నీటి చుక్కను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావంతో నీటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్, సర్పంచ్ బందెల సుజాత, ఏపీఎం శ్రీనివాస్, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళా సంఘాల ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి





రామాయంపేట, అక్టోబర్ 26(జనంసాక్షి): మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఆర్. వెంకటాపూర్ గ్రామంలో బోయ వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు కెంగర్ల గట్టయ్య ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఆదికవి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను అనుసరించి సన్మార్గంలో నడవాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకుగారి ఉమా సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్ అనురాధ నరేష్, వార్డు సభ్యులు, సంఘం సభ్యులు సుతారి శ్రీనివాస్, స్వామి, నరసింహులు, రవి, పెంటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- ప్రజావాణిలో రైతు సంఘం వినతి



చేర్యాల, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నందున చేర్యాల మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు బోడిగం నర్సిరెడ్డి, కార్యదర్శి నాగపురి కనకయ్య డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. నెల రోజులుగా వర్షాలు లేక వరి, పత్తి, మొక్కజొన్న పంటలు ఎండి పోతున్నాయని, దిగుబడులు తగ్గి రైతులు అప్పులపాలవుతున్నారని తెలిపారు. విద్యుత్ కోతలు, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక మోటార్లు కాలిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో తుప్పతి రాజు, నంగి మైసయ్య పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

- తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్



శ్రీరంగాపూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): శ్రీరంగాపూర్ పట్టణ కేంద్రంలోని వాల్మీకి మహర్షి మందిరం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిలేటి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రాములు, వాల్మీకి సంఘం అధ్యక్షుడు కానయిపల్లి శ్రీనివాస్, సురేష్, చెన్నయ్య, జయరాములు, బాలచందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ సహాయ కమిషనర్‌ను కలిసిన జిల్లా డి.డి.యన్.అర్చకులు...



పెద్ద శంకరంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీ విజయ్ రామారావు మెదక్ జిల్లా అర్చక సంఘం పక్షాన జిల్లా అధ్యక్షులు శ్రీ శలాక. రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం అయ్యింది. సకాలంలో అర్చకులకు వేతనాలు ఇస్తున్నందుకు దేవాదాయ శాఖ అధికారులకు శలాక. రాజేశ్వర్ శర్మ ధన్యవాదములు తెలిపినారు. అర్చక సంక్షేమ పథకాలు త్వరిత గతిన అర్చకులకు చేరవేయడంలో దేవాదాయ శాఖ అధికారాలు మరింత వేగవంతమైన సేవలు అందించాలి కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్. మెదక్ జిల్లా అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి పెమ్మరాజు. శ్యాం సుందర్, కోశాధికారి. శిలాంకోట. ప్రవీణ్ శర్మ, సభ్యులు రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

- రేగోడ్ ఎస్సై పోచయ్య



రేగోడ్, అక్టోబర్26 (జనంసాక్షి): మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని రేగోడు ఎస్సై పోచయ్య హెచ్చరించారు. ఈసందర్భంగా సోమవారం మండల కేంద్రమైన రేగోడ్లోని బసవేశ్వర చౌక్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న నేపథ్యంలో మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు.

వాహనదారులు బాధ్యతగా వ్యవహరించి మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు పోలీసులకు సహకరించి ప్రమాదాల నివారణకు తోడ్పడాలని కోరారు.

భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టాలి



నిజాంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండలంలో పడిపోతున్న భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాలు తగ్గడంతో తాగు, సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యత నిస్తూ, భవి ష్యత్తులో నీటికొరత తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

నిజాంపేట్‌లో ప్రశాంతంగా ప్రజావాణి



నిజాంపేట్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఎంపీడీవో సంగ్రామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందకపోవడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

ప్రతి ఒక్కరికీ ఇన్సూరెన్స్ అవసరం: సర్పంచ్



చిన్నశంకరంపేట, అక్టోబర్ 26(జనంసాక్షి): ప్రతిఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సర్పంచ్ నాయిని ప్రవీన్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని చందంపేట గ్రామంలో ఎన్జీవో నాగరాజు, సిఆర్ఓ రాజు, కరస్పాండెంట్ నర్సింహులు ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ కోసం ఆరా తీయడం కాకుండా ముందుగా ఇన్సూరెన్స్ తీసుకొని ప్రతిఒక్కరూ లబ్ధి చేకూరాలని అన్నారు. ఉప సర్పంచ్, నర్సింలు, గ్రామ పెద్దలు తాటికొండ యాదగిరి, పోచ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోహిర్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి



కోహిర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): కోహిర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదికవి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణ రచన ద్వారా భారతీయ సంస్కృతికి విశేష సేవలందించిన మహర్షి ఆశయాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుప్రియ, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్, సర్వేయర్ నర్సింలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల జానమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ





మక్తల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని నల్ల జానమ్మ దేవాలయంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయ భద్రత, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎంపీ నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నాయకులు శ్రీనివాసులు, లక్ష్మీకాంత్ రెడ్డి, బలరాం రెడ్డి,కర్నిస్వామి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ డీకే అరుణ
- స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్ష



మక్తల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మక్తల్ మండలం ఉప్పర్‌పల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని కోరారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని, గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఉప్పర్ పల్లి గ్రామ పంచాయతీ భవిష్యత్తులో స్వచ్ఛతకు సంబంధించి జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత పాటించి, ఉప్పర్‌పల్లిని ఇతరులకు ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి, బలరాం రెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ రవితేజ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ ప్రజావాణికి అధికారుల కరువు!

- 33 శాఖలకు ఎనిమిది నుంచి తొమ్మిది మంది అధికారులే హాజరు..
- అర్జీల స్వీకరణకే పరిమితమవుతున్న కార్యక్రమం

కోహిర్, అక్టోబర్ 26 (జనంసాక్షి):
ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి కోహిర్ మండలంలో అధికారుల హాజరు కొరవడుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల స్థాయిలో సుమారు 33 శాఖలకు చెందిన అధికారులు అందుబాటులో ఉండాల్సి ఉండగా, కేవలం ఎనిమిది నుంచి తొమ్మిది మంది మాత్రమే హాజరవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజావాణి లక్ష్యం నెరవేరడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారులు లేక ప్రజలకు ఇబ్బందులు...
గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రజలు ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణికి వస్తున్నారు. తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో కార్యాలయాలకు వస్తున్నప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో లేక పోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని



పలువురు వాపోతున్నారు.
ఫిర్యాదు చేయాల్సిన శాఖ అధికారి హాజరు కాకపోతే తమ సమస్యలను ఎవరికి వివరించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో మళ్లీ మండల కేంద్రానికి రావాల్సి వస్తోందని, దీని వల్ల సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్జీల స్వీకరణకే పరిమితం...
ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి, సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశం. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపీడీవో కార్యాలయాల్లో వినతులు స్వీకరిస్తున్నారు. అయితే, సంబంధిత అధికారులు గైర్హాజరు కావడంతో ఫిర్యాదులపై సమగ్ర విచారణ, పరిష్కార చర్యలు చేపట్టడం కష్టతరమవుతోంది. అర్జీలను స్వీకరించి నమోదు చేయడమే కాకుండా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి...
కోహిర్ మండల ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. విధులకు గైర్హాజరయ్యే అధికారులపై పర్యవేక్షణ ఉండాలని, ఫిర్యాదుల పరిష్కారానికి గడువు నిర్ణయించి బాధితులకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరుతున్నారు. ప్రజావాణి కేవలం అర్జీల స్వీకరణ కార్యక్రమంగా మిగిలిపోకుండా, ప్రజలకు నిజమైన భరోసా కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న ఈశ్వరమ్మ యాదవ్



కొమురవెల్లి, (జనంసాక్షి):
కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారిని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ దర్శించుకున్నారు.
సోమవారం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చిన ఈశ్వరమ్మ ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేయగా దేవస్థానం పర్యవేక్షకులు చంద్రశేఖర్ స్వామివారి చిత్రపటాన్ని వారికి అందించి సత్కరించారు.
ఈ సందర్భంగా ఈశ్వరమ్మ యాదవ్ మాట్లాడుతూ.. శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్వామివారి దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, చిన్న మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

చిన్న శంకరంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి):



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని రాధేశ్యాం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 261 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పీడీ మాణిక్యం మాట్లాడుతూ, గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్స్ పొంది ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారు వారంలోగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇళ్లు నిర్మించేందుకు ఆసక్తి లేని లబ్ధిదారుల వివరాలను పంచాయతీ కార్యదర్శులు సేకరించి, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ, చిన్న శంకరంపేట మండలాన్ని పూరి గుడిసెలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల తదుపరి విడతలో రేకుల ఇళ్లలో నివసిస్తున్నవారికి, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉంటున్న అర్హులకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాలతి, ఎంపీడీవో దామోదర్, రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చిన్న శంకరంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు.

వరంగల్ డిక్లరేషన్ ఏమైంది..?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కిసాన్ సంఘ్

హత్నూర, అక్టోబర్ 26 (జనంసాక్షి): వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల కిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ సంఘ్ రైతులు సోమవారం తహసీల్దార్ ఫర్హీన్ షేక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రజాక్షేత్రంలో బహిరంగంగా గుప్పించిన హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. రైతులు సాగు చేసే అన్ని పంటలకు ఇస్తామన్న రూ.500 బోనస్‌ను కొన్ని పంటలకే పరిమితం చేశారన్నారు.రైతు భరోసా క్రింద ఎకరాకు కౌలు రైతులకు రూ.15వేలు, భూమి లేని కూలీలకు రూ.12వేలు ఇస్తామని ఊరించి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి స్థానంలో కొత్త పోర్టల్ ను ప్రవేశపెట్టి సరికొత్త రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని నమ్మబలికి 22ఎ చట్టం తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు.వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పి



కోతలు విధించకుండా రోజుకు 8 గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం వల్ల దెబ్బతిన్న పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరంగల్ డిక్లరేషన్ అమలు చేయడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించని యెడల భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతులను కూడగట్టుకుని పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడు డి.కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బి.నర్సింహా రెడ్డి,మాధవరెడ్డి, మురళి, ఆశిరెడ్డి, నర్సింహారెడ్డి, కిష్టయ్య,గోపాల్ రెడ్డి,అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ కిచెన్ వంటశాల ఏర్పాట్లను పరిశీలించిన ఎంఈఓ



మద్దకల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామంలో సోమవారము గోదాం ప్రాంగణంలో నిర్మితమవుతున్న కమ్యూనిటీ కిచెన్ వంటశాల ఏర్పాట్లను మండల విద్యాధికారి జి.సురేష్ పరిశీలించారు. నవంబర్ నెల నుంచి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు చేపడుతున్న ఏర్పాట్లలో భాగంగా వంటశాలలో ఏర్పాటు చేస్తున్న ఆధునిక యంత్రాలు, ఇతర సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఒకేసారి సుమారు 1,500పూరీలు, దోశలు,ఇడ్లీలు తయారు చేయగల యంత్రాల పనితీరు, వంటశాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన అల్పాహారం అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కమ్యూనిటీ వంటశాల అందుబాటులోకి వస్తే విద్యార్థులకు క్రమబద్ధంగా అల్పాహారం అందించేందుకు వీలుకలగనుంది.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది. ఈయన వెంట ఇన్చార్జి హెడ్మాస్టర్ రాజేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెడును విడిచి సన్మార్గంలో నడిస్తే జీవితానికి సార్థకత

• జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు





గద్వాల నడిగడ్డ ఆగస్టు 26(జనంసాక్షి); చెడు మార్గం నుంచి సన్మార్గం వైపు పయనించి, తన జీవితాన్నే ఆదర్శంగా మలుచుకుని, ప్రపంచానికి అపురూపమైన రామాయణ మహాకావ్యాన్ని అందించిన ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు.

సోమవారం ఆదికవి మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మహర్షి జీవిత విశేషాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు, బోధనలు నేటి సమాజానికి అందించే సందేశాన్ని వివరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించి, వేటగాడిగా జీవనం సాగించిన వాల్మీకి మహర్షి, సప్తర్షుల బోధనలతో ఆత్మపరివర్తన చెంది మహర్షిగా అవతరించడం గొప్ప విషయమన్నారు. తనలోని ప్రతికూల ఆలోచనలను విడనాడి, జ్ఞానమార్గంలో పయనిస్తూ, మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం, ఆదర్శ జీవన విలువలను బోధించే రామాయణ మహాకావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, ఆర్ఐ నరేష్, ఆర్ఎస్ఐలు, సూపరింటెండెంట్లు, వివిధ విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుప్పట్ల పంపిణీ





సిద్దిపేట (జనంసాక్షి): సిద్దిపేట పట్టణంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, దాత ప్రశాంత్ రెడ్డి సహకారంతో 30 మంది అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ లతా మాట్లాడుతూ, సంస్థ వ్యవస్థాపకురాలు బాలక్క గత 25 ఏళ్లుగా అనాథ వృద్ధులకు అండగా నిలుస్తూ, దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఐదు రాష్ట్రాల్లో సేవలందిస్తోందని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న అనాథ వృద్ధులకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహాయం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసి, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ మానసిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఏరియా కోఆర్డినేటర్లు సుజాత, లక్ష్మి, దాతలు, స్థానిక వృద్ధులు పాల్గొన్నారు.

వరిగుంతం కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉపేందర్





కొల్చారం, అక్టోబర్ 26 (జనంసాక్షి): మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా జోగిపేట ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా అచ్చనపల్లి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల భూమేష్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యకర్తలకు సముచిత గౌరవం కల్పిస్తూ సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముత్యం గారి గోవర్ధన్, వార్డు సభ్యులు బోడ దాస్ గౌడ్, అరిగే రమేష్, మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవాళికి మార్గదర్శి వాల్మీకి మహర్షి

• రామాయణం మానవ జీవనానికి మార్గదర్శకం: జెడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు



నారాయణపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవ జీవనానికి దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని జెడ్పీ సీఈవో శ్రీనివాస్ రావు, డీఆర్డీవో వెంకట్ రాములు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణం సత్యం, ధర్మం, త్యాగం, కర్తవ్యనిష్ఠ, మానవతా విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. యువత విద్యతో పాటు క్రమశిక్షణ, నిజాయితీ, పెద్దల పట్ల గౌరవం అలవర్చుకోవాలని సూచించారు. రామాయణ సందేశాలను జీవితంలో ఆచరించడమే వాల్మీకి మహర్షికి నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఇతర అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచన



సిర్గాపూర్, అక్టోబర్ 26(జనంసాక్షి): సిర్గాపూర్ మండల కేంద్రంలో నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పంచాయతీ కార్యదర్శి నరసింహా గౌడ్ సూచించారు.జాబ్ కార్డు కలిగిన వారు ఇంకుడు గుంతల నిర్మాణానికి అర్హులని తెలిపారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నరకంటి బాలు, యువకుడు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అల్పాహారం పంపిణీ



పాపన్నపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల వ్యాప్తంగా సోమవారం అల్పాహారం పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, 10 జడ్పీ హెచ్ ఎస్, 42 ప్రాథమికోన్నత, 8 ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మొదటి రోజు ఇడ్లీ,సాంబార్ వడ్డించారు. పొద్చన్‌పల్లి పాఠశాలలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, పాపన్నపేట, దౌలాపూర్, కుర్తివాడ పాఠశాలల్లో సర్పంచులు పావని గౌడ్, అంజయ్య, శ్రీధర్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి...



పాపన్నపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): కొడపాక గ్రామంలో విద్యుత్ స్తంభాలకు వైర్లు ఏర్పాటు చేయాలని,నాగ్సాన్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ రెండు దరఖాస్తులు అధికారులకు అందాయి. సోమవారం పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి ప్రశాంతంగా జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో విష్ణువర్ధన్,తహశీల్దార్ సతీష్‌కుమార్, విద్యా, వైద్య, వ్యవసాయ శాఖాధికారులు ప్రతాప్ రెడ్డి,అన్వర్,శ్రీనివాస రాజు, అటవీ, అబ్కారీ శాఖ అధికారులు శారద, దేవరాజు, హౌసింగ్, ఆర్‌అండ్‌బీ ఏఈలు అరుణ్ ప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



రాజాపూర్, అక్టోబర్ 26(జనంసాక్షి): మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కార్డులు పంపిణీ చేస్తోందని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టాలు సంభవించినా రేషన్ కార్డులు పేదలకు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. మండలంలోని 18 గ్రామాల్లో పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కడుకుంట్లలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



వనపర్తి, అక్టోబర్ 26 (జనంసాక్షి): వనపర్తి మండలం కదుకుంట్ల గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదికవి వాల్మీకి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ,

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షుడు సంద వెంకటేష్, గ్రామ పెద్దలు, వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



కృష్ణ, అక్టోబర్ 26 (జనంసాక్షి): కృష్ణ మండలం చేగుంట గ్రామ శివారులో సోమవారం ఉదయం ఎన్ ఎచ్ 150 హైవే మీద ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెంది ఉన్నాడు.ఈ వ్యక్తి తెల్ల బనియన్, తెల్ల పంచ ఎర్ర తువ్వాల ధరించి ఉన్నాడు వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే కృష్ణ పోలీస్ స్టేషన్ నెంబర్ 87126 71023 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై నవీద్ తెలిపారు.

కన్నుల పండుగగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం



మల్దకల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఆదిశీలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని వేద పండితులు వేదమంత్రాలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కర్నూలుకు చెందిన సజ్జనగాండ్ల మల్లికార్జున దంపతులు కళ్యాణం జరిపించారు. అనంతరం వారికి స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

మార్పునకు మార్గదర్శి మహర్షి వాల్మీకి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఒక మనిషి గతం ఎలా ఉన్నా, తన ఆలోచనలు, సంకల్పం, జ్ఞానంతో మహోన్నత శిఖరాలను అధిరోహించగలడని మహర్షి వాల్మీకి నిరూపించారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

సోమవారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన సేవలను, ఆదికవి కీర్తిని స్మరించుకున్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మానవతా విలువలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఆయన ఆశయాలు సమసమాజ నిర్మాణానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాల్మీకి కేవలం ఒక కావ్యాన్ని రచించిన కవి మాత్రమే కాదని, కోట్లాది ప్రజల హృదయాల్లో ధర్మం, సత్యం, కరుణ, మానవత్వం వంటి విలువలను నాటిన మహనీయుడని కొనియాడారు. మనిషిని నిర్ణయించేది అతని గతం కాదని, అతని ఆలోచనలు, ఆచరణ, ఆశయాలేనని అన్నారు.

మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో పయనిస్తూ సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం వెల్లివిరిసే సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహర్షి వాల్మీకి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సమాజంలోని ప్రజలందరికీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

డివైడర్‌లో మొక్కలకు నీళ్లు పోస్తుండగా ప్రమాదం

- **65 ఏళ్ల ట్రాక్టర్ యజమానికి తీవ్ర గాయాలు**

గుమ్మడిదల, అక్టోబర్ 26 (జనంసాక్షి): NH-765 జాతీయ రహదారిపై గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుండిగల్‌కు చెందిన తక్కెడి జీతయ్య (65) తీవ్రంగా గాయపడ్డాడు. రహదారి మధ్యలోని డివైడర్‌లో ఉన్న మొక్కలకు నీళ్లు పోస్తుండగా మహీంద్రా గూడ్స్ ఆటో ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. దుండిగల్‌కు చెందిన తక్కెడి జీతయ్య, తండ్రి స్వామి, వయస్సు 65 సంవత్సరాలు. ట్రాక్టర్ డ్రైవర్ కమ్ యజమానిగా ఉన్న ఆయన జాతీయ రహదారి మధ్యలోని డివైడర్‌లో ఉన్న మొక్కలకు నీళ్లు పోస్తూ రోడ్డుపై నిలబడి ఉన్నాడు. అదే సమయంలో హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న మహీంద్రా గూడ్స్ ఆటో (TS08 UM1558) ఆయనను ఢీకొట్టింది.



ఈ ప్రమాదంలో జీతయ్య తల, మెడ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్‌హెచ్‌ఓ అరుణ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు.

కల్వేర్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే




కల్వేర్, అక్టోబర్ 26(జనంసాక్షి): కల్వేర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణ ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా జీవీబీ రామ్ జీ పథకం అమలు, గ్రామీణ ఉపాధి అవకాశాలు, అభివృద్ధి పనుల పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చూడాలని, అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జర్నలిస్టు కాలనీ అభివృద్ధి పనులు వేగవంతం

- **జర్నలిస్టు కాలనీ పనుల పరిశీలన: డిప్యూటీ మేయర్ మారేపల్లి**
- **కార్పొరేటర్ రామస్వామి హామీ**
- **రెండు రోజుల్లో డ్రైనేజీ పనులు ప్రారంభం**

మహబూబ్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 26 (జనంసాక్షి): మహబూబ్‌నగర్ జర్నలిస్టు కాలనీలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ రామస్వామి అభివృద్ధి పనులను పరిశీలించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి టిఫిన్ చేశారు. కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలని కార్పొరేటర్‌కు డిప్యూటీ మేయర్ సూచించారు. కాలనీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్ గౌడ్‌ను కోరారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులకు త్వరగా శంకుస్థాపన జరిగేలా కృషి చేస్తానని గోవర్ధన్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాధ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేంద్రచారి, సంఘం అధ్యక్షుడు మధు, జర్నలిస్టులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి ఆశయాలు

సమాజానికి స్ఫూర్తిదాయకం: మంత్రి వాకిటి శ్రీహరి

- **మక్తల్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**
- **రామాయణం ద్వారా మానవతా విలువలను చాటిన మహనీయుడు**

మక్తల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): భారతీయ సంస్కృతి, సాహిత్య చరిత్రలో మహర్షి వాల్మీకికి అత్యున్నత స్థానం ఉందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని రచించి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవతా విలువలను చాటిచెప్పిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. ఆయన





రచించిన రామాయణం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తూ, నేటి సమాజానికి కూడా నైతిక విలువలను బోధిస్తోందని స్పష్టం చేశారు. వాల్మీకి మహర్షి జీవితం పరివర్తనకు ప్రతీకగా నిలుస్తుందని, మనిషి తన ఆలోచనలు, ఆచరణ మార్పు ద్వారా ఎంతటి ఉన్నత స్థాయికైనా ఎదగవచ్చనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుందని అన్నారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు, వారి సేవలను స్మరించుకోవడం మనందరి ప్రథమ కర్తవ్యమని మంత్రి పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమరసతకు, ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. వాల్మీకి చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మెన్ పి నరసింహ గౌడ్ వాల్మీకి సంఘం అధ్యక్షులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి ఆదర్శాలు సమాజానికి స్ఫూర్తిదాయకం

- **వాల్మీకి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): మహర్షి వాల్మీకి జీవితం, ఆదర్శాలు, ఆయన రచించిన రామాయణం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణం మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. మనిషి పట్టుదల, జ్ఞానం, నిరంతర కృషితో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని మహర్షి వాల్మీకి జీవితం చాటిచెబుతుందన్నారు. ఆయన బోధనలను ఆచరిస్తూ సమాజంలో సద్భావన, సమానత్వం, నైతిక విలువలను పెంపొందించుకోవాలని



సూచించారు.

కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీశ్, వాల్మీకి జయంతి ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు బోయ వెంకటేశం, వాల్మీకి బోయ సంఘం ప్రతినిధులు వెంకట రామయ్య, బుచ్చయ్య, సంఘమేష్, ప్రభు, బక్కప్ప, శివరాజ్, శ్రీనివాస్, అనిల్, రాములు, ఆగమయ్య, రాజు, పండరి, జ్ఞానేశ్వర్, దినేష్, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆర్థిక స్వావలంబనకు సెర్ప్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కృషి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా సెర్ప్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంయుక్తంగా కృషి చేస్తున్నాయని ఫౌండేషన్ ప్రాంతీయ నిర్వాహకుడు రవిప్రకాష్ తెలిపారు. సంగారెడ్డి, సదాశివపేట మండలాలకు చెందిన దివ్యాంగులకు సంగారెడ్డిలో స్వయం ఉపాధి అవకాశాలు, వ్యాపార నిర్వహణ, ఆర్థిక ప్రణాళిక, మార్కెటింగ్ పద్ధతులు, చిన్న వ్యాపారాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. సరైన అవకాశాలు, తగిన మార్గదర్శకత్వం అందిస్తే దివ్యాంగులు కూడా విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగగలరని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. దివ్యాంగులను సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఆర్‌డీవో, సదాశివపేట మండల సమాఖ్య ఏపీఎంలు ప్రేమలత, శ్రీనివాస్ సంస్థల ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్వయం ఉపాధి వ్యాపారాలు ప్రారంభించేందుకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్తలు శ్రీకాంత్, రాజవర్ధన్‌తో పాటు మండల సమాఖ్య క్లస్టర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.





ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

• ప్రజావాణిలో 106 వినతుల స్వీకరణ

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి):

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూధన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అధికారులు ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని అంశాలను పూర్తిగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే–రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం తదితర శాఖలకు సంబంధించి మొత్తం 106 వినతులను స్వీకరించారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలు సమర్పించాలి...

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల్లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. కారుణ్య నియామకాలకు సంబంధించి ప్రతి శాఖలో మంజూరైన పోస్టులు, ఖాళీగా ఉన్న పోస్టులు, రోస్టర్ వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లోని సిబ్బంది వివరాలు, ఖాళీల స్థితిగతులు, రోస్టర్ పాయింట్లను



క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. రోస్టర్ నిర్వహణలో గతంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.నిర్మల, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్‌రెడ్డి, డీఆర్డీఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో వ్యాసరచన పోటీలు

• ఉత్తమ వ్యాసాలు రాసిన వారికి బహుమతులు

• జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా సోమవారం సంగారెడ్డిలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాలలో పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రజాసేవా దృక్పథాన్ని పెంపొందించడం, పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం, సామాజిక మాధ్యమాల వినియోగంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా వివిధ అంశాలపై పోటీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ



పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 34 మంది పాల్గొన్నారని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.

అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించిన ఆన్‌లైన్ వ్యాస రచన పోటీల్లో సామాజిక మాధ్యమాల దుర్వినియోగం నివారణలో పోలీసుల పాత్ర, తెలంగాణను



మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో విద్యార్థుల బాధ్యత, సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర వంటి అంశాలపై వ్యాసాలు రాయించారు.

వీటిలో ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

4వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల పరిశీలన

అమరచింత, అక్టోబర్ 26 (జనంసాక్షి):



మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సోమవారం అమరచింత మున్సిపాలిటీలోని 4వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. కౌన్సిలర్ జె.వనిత ప్రకాశం ద్వారా స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి, రవికాంత్, తోఫిక్, కమలాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

గద్వాల, అక్టోబర్ 26 (జనంసాక్షి):



ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ప్రభుత్వ అధికారిక వేడుకల్లో తెలంగాణ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప పాల్గొని మహర్షి చిత్రపటానికి నివాళులర్పించారు. వాల్మీకులు ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు గద్వాల వాల్మీకి భవన్‌లో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమంతు నాయుడు పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణం ప్రపంచానికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమాల్లో సంఘం నాయకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.



గడిపెద్దాపూర్‌లో అగ్ని ప్రమాదం



అల్లాదుర్గం, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల పరిధిలోని గడిపెద్దాపూర్ శివారులో 161వ జాతీయ రహదారి పక్కన గల 'ది ఫామ్ సైడ్ ఫ్యామిలీ రెస్టారెంట్' (దాబా)లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దాబా పక్కన ఉన్న చెత్తను తగులబెట్టే క్రమంలో అతివేగంగా విచిన గాలితో నిప్పు రవ్వ ఎగిరి దాబాలోని గుడిసెలపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.తీవ్ర గాలులతో క్షణాల్లోనే మంటలు మొత్తం దాబాకు వ్యాపించాయి.

ఈ ప్రమాదంలో దాబాలోని సామాగ్రి పూర్తిగా కాలిపోయి సుమారు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు నిర్వాహకులు తెలిపారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. సమాచారం అందుకున్న జోగిపేట అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు.అప్పటికే దాబా కాలిపోయింది.

స్పందన లేని ప్రజావాణి

గద్వాల్ రూరల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): గద్వాల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. గత మూడు నెలల్లో కేవలం 28 అర్జీలు మాత్రమే అందాయి. సమస్యల పరిష్కారంలో జాప్యమే ప్రజల నిరాసక్తతకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.



పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంపై ఎంఈఓ తనిఖీ



కొత్తపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి): కొత్తపల్లి మండలంలోని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ ఆంజనేయులు తనిఖీ చేశారు. భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని, వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించాలి



చిన్నశంకరంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల పరిధిలోని చందంపేట గ్రామంలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ యాదగిరితో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఇంకుడు గుంతల కోసం ముగ్గు పోశారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు వర్షపు నీటిని ఒడిసిపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ సంతోష్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన రజక సంఘం నాయకులు



చేర్యాల, అక్టోబర్ 26(జనంసాక్షి): మున్సిపల్ కమిషనర్‌ను చేర్యాల పట్టణ రజక సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కలిసిన వారిలో పట్టణ రజక సంఘం అధ్యక్షుడు శివగారి అంజయ్య, శనిగారి యాదగిరి, తుమ్మలపల్లి అంజయ్య, రాచకొండ శ్రీనివాస్, ఎర్రోళ్ల పరశురాములు, బస్వరాజు పోచయ్య, తుమ్మల పల్లి శ్రీనివాస్, బస్వరాజ్ భాస్కర్, తుమ్మలపల్లి బాలయ్య, శనిగారి రాజు, పెద్దిగారి రమేష్, శివగారి శ్రీకాంత్, బూసరాజు శ్రీనివాస్, శనిగారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



ఊర్కొండ, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఊర్కొండ మండల కేంద్రంలో వాల్మీకి కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల–కల్వకుర్తి ప్రధాన రహదారిపై మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదికవి వాల్మీకి అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానజ్యోతిని వెలిగించే రామాయణ మహాకావ్యాన్ని రచించారని కొనియాడారు. కార్యక్రమంలో వాల్మీకి మండల అధ్యక్షుడు మల్లేపల్లి వెంకటయ్య, సర్పంచ్ మేకల మంజుల శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పోలె రాజు, నాయకులు, వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక సీజ్: తహసీల్దార్

పాపన్నపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): అనుమతి లేని ఇసుక కుప్పలను సీజ్ చేసినట్టు తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం నాగ్సన్‌పల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. మూడు వేర్వేరు ప్రాంతాల్లో అనుమతి లేని సుమారు 19 ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక నిల్వలను గుర్తించి సీజ్ చేశారు.

కుచినెర్లలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



కేటీదొడ్డి, అక్టోబర్ 26 (జనంసాక్షి): కుచినెర్ల గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రామాయణం ద్వారా మానవాళికి ధర్మాలు, ఆదర్శాలను అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఆయన బోధనలను ప్రతిఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎం.రామకృష్ణ నాయుడు, సర్పంచ్ కె.కృష్ణ, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



రాయికోడ్, అక్టోబర్ 26 (జనంసాక్షి): రాయికోడ్ మండల కేంద్రంతో పాటు నల్లంపల్లి, మహ్మదాపూర్, పిప్పడ్‌పల్లి తదితర గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి, మహర్షి విగ్రహాలకు పూజలు చేశారు. రాయికోడ్‌లో విగ్రహ ఊరేగింపు, మహా హారతి అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేశారు. రామాయణం, శ్రీరాముడి ఆదర్శాలను అనుసరించి ధర్మబద్ధంగా జీవించాలని పెద్దలు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ఐ కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా క్రీడాకారుల ప్రతిభ



చేర్యాల, అక్టోబర్ 26 (జనంసాక్షి): గజ్వేల్‌లో జరిగిన 70వ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ఐ కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. అండర్-14 బాలికల విభాగంలో కీర్తి వందన గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అశ్విత, మిథిలేష్, బి. సంజయ్, సిరి చందన, యశ్వంత్, లక్షిత, వైష్ణవి సిల్వర్ మెడల్స్ సాధించారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన చింతల మల్లేశం, పి. నవీన్ కుమార్‌లను సిద్దిపేట బీజేఆర్ భవన్‌లో సన్మానించారు. కార్యక్రమంలో కరాటే చీఫ్ డాక్టర్ మహమ్మద్ సాజిద్ పాషా, ఎల్లాదాసు, విజ్జగిరి ప్రభాకర్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వనపర్తిలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం

- **త్వరలో సొంత భవనం.. రూ.9 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సదుపాయాలు**

వనపర్తి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): వనపర్తి జిల్లా విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయం దోహదపడుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. సోమవారం నాగవరం శివారులో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని ఆయన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ప్రారంభించారు. నాలుగు నెలల క్రితమే తరగతులు ప్రారంభం కాగా, తాజాగా అధికారిక ప్రారంభోత్సవం నిర్వహించారు.

అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ తరగతి గదులను పరిశీలించి విద్యాబోధన, ప్రవేశాల ప్రక్రియ, పాఠశాల నిర్వహణపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.

విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ వనపర్తికి కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం సంతోషకరమన్నారు. జిల్లా కలెక్టర్ అనుమైన భవనాన్ని కేటాయించడంతో విద్యాలయం ప్రారంభమైందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఎంపీ మల్లు రవి చేసిన కృషి అభినందనీయమన్నారు. ఢిల్లీలో సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరపడం వల్ల విద్యాలయం ఏర్పాటు సాధ్యమైందని చెప్పారు. త్వరలోనే విద్యాలయానికి సొంత భవనం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎంపీ సహకారంతో రూ.9 కోట్ల సీఎస్ఆర్ నిధుల ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి



చేస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు పంపించామని, ఇందుకోసం అనువైన భూమిని పరిశీలించినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు అధిక దరఖాస్తులు రావడంతో నిబంధనల ప్రకారం లక్కీ డ్రా నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రామాయంపేట ప్రజావాణిలో పది ఫిర్యాదులు స్వీకరణ



రామాయంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై పది అర్జీలు అందినట్లు ఎంపీడీవో సాజిలోదిన్ లిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఐదు, రెవెన్యూ సమస్యలపై మూడు, పింఛన్ కోసం ఒకటి, వీల్‌చైర్ మంజూరు చేయాలని మరొక అర్జీ అందినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



ఆత్మకూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఆత్మకూర్ పురపాలక కేంద్రం గాంధీ చౌరస్తాలో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర, ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన



వడ్డేపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాల నేపథ్యంలో కోయిల్దిన్నె గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి పొదుపు, విద్యుత్ ఆదా, ఇంకుడు గుంతల నిర్మాణం, పశువులకు నీటి తొట్టెల ఏర్పాటు గురించి వివరించారు. రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించారు. కళాకారులు రాహుల్, హజరత్, కేశవులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్రీ ప్రైమరీ పాఠశాలల బోధిస్తున్న వారి వేతనాలపై డీఈఓ స్పందన

- **సాంకేతిక సమస్యతోనే వేతనాల చెల్లింపులో జాప్యం..సమస్య**
- **పరిష్కారం కాగానే ఖాతాల్లో జమ: జిల్లా విద్యాధికారి విజయకుమారి**

మహమ్మదాబాద్,అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల పరిధిలోని ఫ్రీప్రైమరీ పాఠశాలల్లో బోధన అందిస్తున్న ఉపాధ్యాయురాల వేతనాల చెల్లింపులో జాప్యంపై జిల్లా విద్యాశాఖ స్పందించింది.మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా ఉన్న ఎనిమిది ఫ్రీ ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలకు వేతనాలు అందకపోవడంపై జనంసాక్షి,దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా విద్యాధికారి విజయకుమారి స్పందించారు.ఈవిషయంపై ఫోన్ ద్వారా వివరణ కోరగా,రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీ ప్రైమరీ విద్యా బోధనలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాల వేతనాల చెల్లింపులు సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయాయని ఆమె తెలిపారు. ఈసమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి,తీసుకెళ్లినట్లు వెల్లడించారు.సాంకేతిక సమస్య పరిష్కారమైన వెంటనే ఉపాధ్యాయురాల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమఅవుతాయని,స్పష్టంచేశారు.

ప్రధాని మోదీ తండ్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

- **రాజకీయ విమర్శలు విధానాలకే పరిమితం కావాలి: ఈర్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్**



తెలకపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి): దేశ ప్రధాని నరేంద్ర మోదీ తండ్రి గురించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను బీజేపీ ఓబీసీ మోర్చా నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ ఖండించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు విధానాలు, ప్రజా సమస్యలు, పాలనకు సంబంధించిన అంశాలపై ఉండాలే తప్ప, వ్యక్తిగత కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం సమంజసం కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, రాజకీయ నాయకులు మాట్లాడే మాటల్లో హుందాతనం, పరస్పర గౌరవం ఉండాలని పేర్కొన్నారు. దేశ అత్యున్నత పదవిలో ఉన్న ప్రధాని కుటుంబ సభ్యుల గురించి మాట్లాడేటప్పుడు రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు తమ మాటల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించాలని అన్నారు. ప్రచారంలో ఉన్న వ్యాఖ్యల పూర్తి సందర్భాన్ని పరిశీలించి, సంబంధిత నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయాలని ఈర్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



జడ్చర్ల, అక్టోబర్ 26 (జనంసాక్షి): రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం ఉపతహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన రైతులకు వడ్డీతో రుణమాఫీ, ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల సాయం, 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. అన్ని పంటలకు మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇవ్వాలని, చక్కెర ఫ్యాక్టరీలు పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకోబ, బాలకృష్ణ, జగ్‌పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ ఇసుక డంపులపై రెవెన్యూ అధికారుల కొరడా!

బాలానగర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): బాలానగర్ మండల పరిధిలోని సూరారం, నందారం, మాచారం గ్రామాల్లో ఫిల్టర్ ఇసుక డంపులపై బాలానగర్ మండల రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించిన ఇసుక డంపులను అధికారులు ధ్వంసం చేశారు.

ఈ చర్యల్లో ఎంఆర్ఐ శ్రీనివాసులుతో పాటు జీపీఓలు





సాయిలు, రాఘవేందర్, రమేష్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో ఇసుక నిల్వలపై అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న డంపులను గుర్తించి వాటిపై చర్యలు తీసుకున్నారు.


ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేయడం, తరలించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని



రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలో అక్రమ ఇసుక నిల్వలు, రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

ఎంఆర్ఐ శ్రీనివాసులు, జీపీఓలు సాయిలు, రాఘవేందర్, రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యలతో అక్రమ ఇసుక డంపుల నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది.

యువత అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ మహేష్



సిర్గాపూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ యువతకు పలు సూచనలు చేశారు. సెల్ ఫోన్లు, సోషల్ మీడియాను బాధ్యతారహితంగా వాడటం వల్ల కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి యాప్‌లలో చట్టవిరుద్ధమైన వీడియోలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా 18 ఏళ్లలోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

దండుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




తూప్రాన్, అక్టోబర్ 26 (జనంసాక్షి): దండుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మరాఠి నాగరాజు, ఏపీఎం సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారులు కిషన్ నాయక్, మమత, మంజుల, గ్రామ సంఘం ఓబీ ఉమారాణి, నాయకులు బిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పాములరెడ్డిపల్లి కేజీబీవీ హాస్టల్ ప్రహరీ నిర్మాణానికి రూ.77.35 లక్షలు

అమరచింత, అక్టోబర్ 26 (జనంసాక్షి): సోమవారం మండల కేంద్రంలోని పామిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు రూ.77.35 లక్షల నిధులు కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు, టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనల మేరకు ఈ పనులు ప్రారంభం కానున్నాయి. బాలికల భద్రతకు ప్రాధాన్యత కేజీబీవీ హాస్టల్‌కు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం ద్వారా విద్యార్థినుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి అవకాశం కలగనుంది. హాస్టల్ ప్రాంగణానికి రక్షణ కల్పించడంతో పాటు, విద్యార్థినులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు ఈ నిర్మాణం దోహదపడనుంది. విద్యార్థినుల భద్రత, విద్యా సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ నిధుల కేటాయింపు ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానికంగా విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రమేష్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. రవికాంత్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, 4వ వార్డు కౌన్సిలర్ జె. వనిత ప్రకాశ్, కోఆప్షన్ సభ్యుడు తోఫిక్, మార్కెట్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్, పోసిరి విష్ణు, కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, వీరేష్ గౌడ్, శ్రీరామ్ నరేష్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు బండి బీసీ రెడ్డి, మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, కాంట్రాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- వరంగల్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి



తెలకపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి): రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. అర్హులైన రైతులకు రుణమాఫీ, కౌలు రైతులకు రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల సాయం, 24 గంటల ఉచిత విద్యుత్, అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలన్నారు. స్పందించకపోతే రైతాంగంతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అశోక్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి దాతల విరాళం..రూ.1.25 లక్షలు అందజేత




వెల్దండ, అక్టోబర్ 26 (జనంసాక్షి): వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేశారు. వెల్దండ మాజీ ఎంపీపీ దివంగత ధ్యాప లింగారెడ్డి కుమార్తె, ఉప్పర్‌పల్లికి చెందిన అనంత మాలతి రూ.1,00,116 విరాళంగా అందించగా,చారగొండ గ్రామానికి చెందిన సుజాత రూ.25,116 అందజేశారు.ఇద్దరూ కలిపి మొత్తం రూ.1,25,232 విరాళంగా అందించారు. దాతల సహకారానికి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రాసీడింగ్స్ అందజేత

మెదక్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మెదక్ నియోజకవర్గంలోని మెదక్, హవేలీ ఘనపూర్ మండలాలు, మెదక్ పట్టణానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రొసీడింగ్స్ కాపీలు అందజేశారు. మెదక్ మండల లబ్ధిదారులకు మక్త భూపతిపూర్‌లోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో, హవేలీ ఘనపూర్ మండల లబ్ధిదారులకు, మెదక్ పట్టణ లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా సరైన నివాస సదుపాయాలు లేని నిరుపేద కుటుంబాలకు



పక్కా ఇళ్లు కల్పించడం ద్వారా భద్రతతో కూడిన గౌరవప్రదమైన జీవనానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సంక్షేమ పథకాల అమలులో అర్హుల గుర్తింపు, పత్రాల పరిశీలన, సంబంధిత శాఖల మధ్య సమన్వయం కీలకమని తెలిపారు. పూరి గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు మెరుగైన నివాస సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, లబ్ధిదారులకు తగిన మార్గదర్శకత్వం అందించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, ఆర్డీవో రమాదేవి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశురామ్ గౌడ్, మెదక్, హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు మార్గం నాగరాజు, గుండారం కిరణ్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సురక్షిత బ్యాచ్ పన్ అభియాన్‌ను ప్రారంభించిన జడ్జి అవినాష్

నారాయణపేట, అక్టోబర్ 26(జనంసాక్షి): బాలల హక్కులే మన భవిష్యత్తు , నా బాల్యం – నా హక్కు అంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ విద్యార్థులచే అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ ప్రతిజ్ఞ చేయించారు. నారాయణపేట లో "సురక్షిత్ బచ్‌పన్ అభియా న్" సోమవారం ఆయన ప్రారంభించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన "సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" – పోక్సో చట్టం 2012 పై అవగాహన కార్య క్రమం నేడు ఘనంగా ప్రారం భమైంది.మొదటి రోజు "మేరా బచ్‌పన్ మేరా అధికార్ – నా బాల్యం నా హక్కు" ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్, నారాయ ణపేట లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి, నారాయణపేట కే. అవినాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు, ఆడు కునే హక్కు, సురక్షితంగా ఉండే హక్కు ఉందని, బాల ల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజే శారు. పోక్సో చట్టం 2012 గురించి, మంచి స్పర్శ–చెడు స్పర్శగురించి, ఏదైనా ఇబ్బంది అనిపిస్తే భయప డకుండా 1098 – చైల్డ్ లైన్, 100 – పోలీస్, 15100 – డి ఎల్ ఎస్ ఏ టోల్ ఫ్రీ కి కాల్ చేయాలనీసూచించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ హక్కులపై ప్రతిజ్ఞ చేశారు.డి ఎల్ ఎస్ ఏ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, ఉచిత న్యాయవాది, మధ్యవర్తి త్వం, లోక్ అదాలత్, బాధితులకు పరిహారం, బాలల రక్షణ వంటి సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి, బాలలకు, మహిళలకు ఎల్లప్పుడూ



అండగా ఉంటుందని తెలిపారు. ఈ రోజు మీరు తెలుసుకున్న విషయాలను ఇంటికి వెళ్లి మీ తల్లిదండ్రులకు, తోటి స్నేహితులకు తప్పక చెప్పండి. మీ తల్లిదండ్రు లకు కూడా సేవలు, హెల్ప్ లైన్ నంబర్లు తెలియజే యండి. మీరు చెబితేనే సమాజంలో అవగాహన పెరుగుతుంది" అని జడ్జి పిల్లలకుసూచించారు. తదుపరి రేపు రెండవ రోజు "కానూన్ జానో బచ్‌పన్ బచావో" అంశంపై కస్తూర్బా గాంధీ విద్యాలయం, యాదగిరి రోడ్డులో కార్యక్రమం జరుగుతుందని న్యాయ మూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్,ఎం ఈ ఓ బాలాజీ, చైల్డ్ డిపార్ట్‌మెంట్ కరిష్మా, అనిత, నర్సిము లు, పోలీస్ అధికారి అశోక్ కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు, ప్యానల్ న్యాయవాదులు పాల్గొ న్నారు.

కలెక్టరేట్ ప్రజావాణికి 11 ఫిర్యాదులు



నారాయణపేట అక్టోబర్26(జనంసాక్షి): కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి 11 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెం డింగ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపు తూ త్వరగా పరిష్కరించా లని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లాస్థాయి అథ్లెటిక్స్, చెస్ పోటీలు



నారాయణపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్, చెస్ పోటీలు నిర్వహించారు. మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను డీఈఓ గోవిందరాజులు ప్రారంభించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో 100, 200, 400 మీటర్ల పరుగులు, లాంగ్‌జంప్, హైజంప్, డిస్కస్‌తో, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. విజేతలు మహబూబ్‌నగర్‌లో జరిగే ఉమ్మడి జిల్లా పోటీల్లో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాలలో చెస్ పోటీలను ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ హనీఫ్ ప్రారంభించారు. చెస్ ఏకాగ్రతను పెంచుతుందని, విద్యార్థులకు చదువులోనూ ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయా మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆశయాలను కొనసాగించాలి



జడ్చర్ల, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఆది కవి వాల్మీకి మహర్షి ఆశ యాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చా రు. సోమవారం మాచారం గ్రామంలో వాల్మీకి జయంతి సంద ర్భంగా మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథి ఎం.బి. బాలకృష్ణ రామాయణ మహాకావ్య విశిష్టతను, సమాజ అభివృద్ధిలో వాల్మీకి ఆశయాల ప్రాధాన్యతను వివరించారు. జడ్చర్ల పట్టణంలోనూ వాల్మీ కి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమాల్లో సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో ముళ్లపాదల తొలగింపు



రాజోళి, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండలం లోని తూర్పు గార్ల పాడు స్మశాన వాటిక ఆవరణలో గత కొన్ని ఏళ్లుగా ముళ్ల కంప చెట్లు పెరిగి, అంత్య క్రియల కోసం అక్కడికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన స్థానిక సర్పంచ్ మాది రెడ్డి వెంకటేశ్వరమ్మ సోమవారం స్పందించారు. జేసీబీ సాయంతో స్మశాన వాటికలో ఆవరణ చుట్టూ ఉన్న ముళ్ల కంప చెట్లను తొల గించి శుభ్రం చేయించారు. ప్రజల సమస్యను గుర్తించి పరిష్కారా నికి చర్యలు తీసుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అమరచింత క్రీడా మైదానం అభివృద్ధికి రూ.44 లక్షలతో శ్రీకారం

- **క్రీడలు యువజన శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి**

అమరచింత, అక్టోబర్ 26 (జనంసాక్షి): సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) మైదానాన్ని ఆధునిక క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేసేందుకు రూ.44 లక్షల వ్యయంతో పనులు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభి వృద్ధి, మత్స్య, క్రీడలు యువజన శాఖల మంత్రి వర్యులు. శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, టీజీ టాడీ టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

ఈ ప్రాంగణంలో ముందుగా గ్రౌండ్ లెవలింగ్ పనులు చేపట్టడంతో పాటు విద్యార్థులు, యువతకు వివిధ క్రీడల్లో శిక్షణ పొందేందుకు అనువుగా ఉన్నందుకు మైదానాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా 1) క్రికెట్, 2) వాలీబాల్, 3) కబడ్డీ, 4) బ్యాడ్మింటన్ క్రీడలకు ప్రత్యేకంగా మైదానాలను ఏర్పాటు చేయడంతో పాటు స్విమ్మింగ్ పూల్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు.

ఈ అభివృద్ధి పనులు పూర్తయితే అమరచింతతో పాటు పరిసర గ్రామా ల విద్యార్థులు, యువ క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ యువతకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయమని స్థానిక నాయకులు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రమేష్ ముదిరాజ్ అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. రవికాంత్ అమరచింత మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ 6వ వార్డు కౌన్సిలర్ ఎరుకలి రాములు 4వ వార్డు కౌన్సిలర్ వనిత ప్రకాశం కోఆప్షన్ సభ్యుడు తోఫిక్ మార్కెట్ డైరెక్టర్ కమలాకర్ గౌడ్ పోసిరి విష్ణు కిసాన్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్ మాజీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి మండల నాయకులు మహిపాల్ , పోతు శ్రీధర్ శ్రీరామ్ నరేష్ యాదవ్ వీరేష్ గౌడ్ పురుషోత్తం తోఫిక్ , ఇమాన్యుల్ రాజేశ్వర్ రెడ్డి జాన్ స్టీవెన్ , మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి రవికుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

రాష్ట్రస్థాయి క్రికెట్ సమరం



గద్వాల,అక్టోబర్ 26 (జనంసాక్షి): స్థానిక ఇండోర్ స్టేడి యం వేదికగా 70వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17 బాలుర క్రికెట్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడా పోటీలను గద్వాల మున్సిపల్ ఛైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ టాస్ వేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఈ పోటీలు చక్కని వేదికని నిర్వాహకులు తెలిపారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో సాగే ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి అండర్-17 క్రికెట్ జట్టు ఎంపికలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయు లు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ప్రమాదకర ఐరన్ పోల్స్ వెంటనే తొలగించాలి

- **మాజీ కౌన్సిలర్ బుక్క మహేష్**



జడ్చర్ల, అక్టోబర్ 26 (జనంసాక్షి):పురపాలక పరిధిలోని కావేరమ్మపేట 2వ వార్డు గ్రామ చావిడి వద్ద ప్రమాదకరంగా మారిన ఐరన్ విద్యుత్ పోల్స్‌ను వెంటనే తొలగించాలని, లో-వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ బుక్క మహేష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కావేరమ్మపేట గ్రామ చావిడి సమీపంలో ఉన్న పాత ఐరన్ పోల్స్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయ ని, వాటి వల్ల స్థానికులు, బాటసారులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. అలాగే వార్డులో ఎదురవుతున్న లో-వోల్టేజ్ సమస్య కారణంగా విద్యుత్ ఉపకరణాలు పాడవుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో విద్యుత్ కన్స్యూమర్ ఫోరంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పూర్తి చేసి, ప్రజలకు ఉపశమనం కలిగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సానుకూలం గా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలకపల్లి
ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 22 వాహనాలకు వేలం

- **ఈ నెల 28న ఉదయం 11 గంటలకు వేలం ప్రక్రియ**
- **ఆసక్తి గలవారు ధరావతు రుసుము చెల్లించి పాల్గొనాలి**

తెలకపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి): తెలకపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి పట్టుబడిన 22 వాహనాలను వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ వెల్లడించారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా తయారీ, విక్రయాలు, నల్లబెల్లం, పట్టికకు సంబంధించిన కేసుల్లో పట్టుబడిన ఈ వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు తెలకపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో వేలం ప్రక్రియ నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదానికి ఆసక్తి ఉన్న వ్యక్తులు నిర్ణీత ధరావతు రుసుము చెల్లించి, ముందస్తుగా హాజరుకావాలని అధికారులు సూచించారు. కావున ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, నిబంధనల ప్రకారం వేలం ప్రక్రియలో పాల్గొనాలని తెలకపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

ఏదుల మండల కేంద్రంలో
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం



రేవల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఏదుల మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు తేదీ 28.10.2026 నుండి 06.11.2026 వరకు అవకాశం కలదని, గతంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ లిస్టు పూర్తిగా రద్దయిందని, పాత-కొత్త ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్త వారు అక్టోబర్ 31-2023 నాటికి పట్టభద్రులై ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంకల శాంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి కోడిగంటి రాంచందర్, ఎన్ఎస్‌యుఐ ఉమ్మడి మండల అధ్య క్షులు జానకి రామ్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కిల్లే బిరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పగడాల కృష్ణయ్య, చెన్నారం బిఎల్ఎ డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

కుస్తీ పోటీల్లో ఖేడ్ గురుకుల విద్యార్థుల ప్రతిభ



నిజాంపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి): నిజాంపేట్ పాఠశాల మైదా నంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌జీఎఫ్ కుస్తీ పోటీల్లో నారా యణఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్-19 విభా గంలో ఐదుగురు విద్యార్థులు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

వాల్మీకి జీవితం కృషి, పట్టుదల, మానవీయ విలువలకు ప్రతీక

- మనిషిని గొప్పవాడిని చేసేది పుట్టుక కాదు.. ఆలోచనలు, ఆచరణ, వ్యక్తిత్వం: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి రూరల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా నాగవరం గ్రామంలోని మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన స్వగృహంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి రచించిన రామాయణం ధర్మం, సత్యం, న్యాయం, మానవత్వం వంటి విలువలను ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. వేటగాడిగా జీవితాన్ని ప్రారంభించిన వాల్మీకి తనలో వచ్చిన మార్పు, తపస్సు, సాధనతో మహర్షిగా ఎదిగి ఆదికవిగా ప్రసిద్ధి చెందారని కొనియాడారు. ఆయన రచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

పుట్టుక కాదు.. వ్యక్తిత్వమే ముఖ్యం...

మనిషిని గొప్పవాడిని చేసేది పుట్టుక కాదని, అతని ఆలోచనలు, ఆచరణ, వ్యక్తిత్వమేనని వాల్మీకి జీవితం నిరూపిస్తోందన్నారు. కృషి, పట్టుదల, సంకల్పంతో జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. వాల్మీకి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం, మానవత్వంతో జీవించాలని పిలుపునిచ్చారు.

వాల్మీకి వర్గ అభ్యున్నతికి కేసీఆర్ కృషి...



ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వాల్మీకి సామాజిక వర్గ అభ్యున్నతికి మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని నిరంజన్ రెడ్డి తెలిపారు. వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జీవో తీసుకువచ్చారని, చల్లప్ప కమిషన్ ద్వారా ఆ వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సిఫార్సు చేశారని వివరించారు. వాల్మీకి వర్గ హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సామాజిక వర్గ ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, కె.మాణిక్యం, ఉంగ్లం తిరుమల్, వేణు గోపాల్, దేవర్ల నరసింహ, నీలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26(జనంసాక్షి):



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, చట్టపరంగా పరిష్కరించేందుకు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

ప్రజావాణిలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... స్థానిక పోలీసు స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాని పక్షంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు.

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా తమ ఫిర్యాదులను తెలియజేయాలని సూచించారు.

ప్రజలు తమ సమస్యలను పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, చట్టపరమైన పరిష్కారం పొందేందుకు ప్రజావాణి మంచి వేదికగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- ప్రజావాణిలో వినతిపత్రం అందజేత

మహమ్మదాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి):



ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని మహమ్మదాబాద్ మండల జర్నలిస్టులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ విద్యాశాఖారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు అందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేకపోవడం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం గుర్తించి, అర్హులకు నిబంధనల ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కూడా వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు.

కార్యక్రమంలో మండల జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కొత్త గోపాల్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు జె.నాగరాజు, అధ్యక్షుడు సి.బాలరాజు, దస్తయ్య, రామకృష్ణారెడ్డి, దాన కారి రవి, వెంకటేష్, నవీన్, రఘుపతి రెడ్డి, హన్మంత్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 26 (జనంసాక్షి):



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము హెచ్చరించారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 14 రోజులుగా ధర్నా చౌక్‌లో ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం పరిధిలో 78 క్యాడర్లలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకపోవడం విచారకరమన్నారు. ఎన్‌హెచ్‌ఎం సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 31 నుంచి 70 శాతానికి పెరిగాయని, శిశు మరణాల రేటు తగ్గిందని, 2.98 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు.

ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్‌తో 100 శాతం వేతనాలు, వార్షిక ఇంక్రిమెంట్లు, లాయల్టీ బోనస్, మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా, పెండింగ్ బకాయిల చెల్లింపు, ప్రతి నెల ఐదో తేదీలోపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మహేష్‌బాబు, బద్రి, రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

నాసిరకం పత్తి విత్తనాలతో తీవ్రంగా నష్టపోయిన రైతు

- ఎకరానికి రూ.40 వేల పెట్టుబడి.. కేవలం క్వింటా దిగుబడి
- నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 26(జనంసాక్షి):



సదాశివ పేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు ఎం.డి. జలీల్ నాసిరకం పత్తి విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సదాశివపేటలోని ఆద్యా పతి విత్తనాల దుకాణం, జై భవాని ట్రేడర్స్‌లో నాలుగు ప్యాకెట్ల చొప్పున పత్తి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసినట్లు తెలిపారు. తన సొంత భూమిలో ఐదు ఎకరాలతో పాటు సర్వే నంబరు 262లో మరో ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మొత్తం 11 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు పేర్కొన్నారు. ఎకరానికి రూ.40 వేల చొప్పున పెట్టుబడి పెట్టగా, సాధారణంగా 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉందన్నారు. అయితే, నాసిరకం విత్తనాల కారణంగా ఎకరానికి కేవలం ఒక క్వింటా మాత్రమే దిగుబడి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అధ్యా షాపు వారు అమ్మిన పత్తి విత్తనాలు నిండా ముంచాయని ఆందోళన వ్యక్తం చేశారు.

విత్తనాలు సరఫరా చేసిన దుకాణ యజమానిపై చర్యలు తీసుకొని, తనకు తగిన నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పంట నష్టంపై వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు, నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు జలీల్ విజ్ఞప్తి చేశారు. మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ రైతు పక్షాన నిలబడి నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని కోరుతూ వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు.

రైతులకు పథకాలపై అవగాహన కల్పించరా!

- అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం.. పశుసంవర్ధక శాఖ అధికారి సస్పెన్షన్‌కు ఆదేశాలు

కల్వకుర్తి,అక్టోబరు 26 (జనంసాక్షి): రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.ప్రభుత్వం 75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు అందిస్తున్నా.. ఆ విషయం రైతులకు తెలియక ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్న వైనంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నాగరాజును సస్పెండ్ చేయాలని ఆదేశించడంతో పాటు,వ్యవసాయ శాఖ ఏఈఓ సురేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని సూచించారు.





క్షేత్రస్థాయి పరిశీలనలో వెలుగులోకి..

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో సోమవారం కలెక్టర్ పర్యటించారు.గ్రామానికి చెందిన రైతు తాజుద్దీన్ వ్యవసాయ క్షేత్రంలోని నీటి గుంటను పరిశీలించి,నీటి వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతు కృష్ణయ్య మూడున్నర ఎకరాల్లో నిర్వహిస్తున్న పాడి పరిశ్రమను సందర్శించారు. పశువుల పోషణ,దాణా,పచ్చిమేత అందుబాటు, పాడి పరిశ్రమ ద్వారా వస్తున్న ఆదాయం తదితర అంశాలపై ఆరా తీశారు.

ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్న రైతు...

పశువులకు అవసరమైన పచ్చిమేత కోసం గడ్డి విత్తనాలను ఎక్కడి నుంచి తెస్తున్నారని కృష్ణయ్యను కలెక్టర్ ప్రశ్నించారు.ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్నామని రైతు తెలిపారు. ప్రభుత్వం 75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు అందిస్తున్న విషయం తమకు తెలియదని, సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వలేదని వివరించారు. దీంతో రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో అధికారుల వైఫల్యంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన రైతులకు అందేలా చూడటం అధికారుల బాధ్యతని కలెక్టర్ స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో రైతులకు పథకాల వివరాలు తెలియజేయకుండా నిర్లక్ష్యం వహించడం పై మండిపడ్డారు.ఈ వ్యవహారంలో మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నాగరాజును సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఏఈఓ సురేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న రాయితీలు, పథకాలపై నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్, సర్పంచి తలసాని కృష్ణారెడ్డి,తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో యాదయ్య,పంచాయతీ కార్యదర్శి రమేష్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే

మల్దకల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల పరిధిలోని దాసరపల్లి, బిజ్వారం, ఉలిగేపల్లి, మల్దకల్,శేషంపల్లి, తాటికుంట గ్రామాలలో సోమవారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారు.



గ్రామాలలో వాల్మీకి విగ్రహం చేయడం గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొంటుంది ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని అనుగ్రహం ఉన్న ఉన్నప్పుడే మనం ఏ పని చేసినా ఆ పనిలో విజయం కలుగుతుంది తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది వాల్మీకి జయంతి వేడుకలు పండగ వాతావరణం వాల్మీకి మహర్షికి పూజించుకొని జరుగుతుంది.ప్రతి గ్రామాలలో రైతులు, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వాల్మీకి మహర్షి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి,సత్య రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రహల్లాదరావు, సర్పంచులు వెంకటేష్, చిట్టెమ్మ, నాయకులు వెంకటన్న, భరత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తిప్పన్న, తలారి నర్సింహులు, నరేందర్, మధు, నర్సింహులు, చిన్న రాముడు,ప్రతాప్, పరశురాముడు, ప్రవీణ్, తిమ్మప్ప,రమేష్, నాయకులు,వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చారు.. రుణమాఫీ ఎక్కడ?

- రైతుల 12 డిమాండ్లు అమలు చేయాలి



కోహిర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎన్నికల హామీలను అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్–తెలంగాణ నాయకులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ‘చలో తహసీల్దార్ కార్యాలయం’ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

వరంగల్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన రూ. 2 లక్షల పంట రుణమాఫీని అర్హులైన రైతులందరికీ వెంటనే అమలు చేయాలని కోరారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్, అన్ని పంటలకు గిట్టుబాటు ధర, క్వింటాలుకు రూ.500 బోనస్, రైతుభరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం, రైతు బీమా మొత్తాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

పోడు, అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలని, 22-ఏ నిషేధిత జాబితాలోని పట్టా భూములను పరిశీలించి అర్హమైన వాటిని తొలగించాలని కోరారు. సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ రహదారులు మెరుగుపరచాలని తెలిపారు. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఇచ్చిన హామీలను కాలపరిమితితో అమలు చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇన్‌స్పైర్ జాతీయ

ప్రదర్శనలో సంగారెడ్డి విద్యార్థుల ప్రతిభ

- ఇద్దరి ప్రాజెక్టులకు అంతర్జాతీయ గుర్తింపు.. జపాన్ పర్యటనకు ఎంపిక

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): ఇన్‌స్పైర్ మానక్ అవార్డుల జాతీయస్థాయి ప్రదర్శనలో సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించగా, ఇద్దరి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన 12వ జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ నుంచి 52 ప్రాజెక్టులు పాల్గొన్నాయి. రాష్ట్రం నుంచి టాప్-60లో చోటు సంపాదించిన ఐదుగురిలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు ఉన్నారు. వీరు రాష్ట్రపతి భవన్‌లో ప్రాజెక్టుల ప్రదర్శనతో పాటు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు.



పటాన్‌చెరులోని ఆరిజిన్ టెక్నో పాఠశాలకు చెందిన చౌడవరం సాయి మేఘన మిరియాల స్ప్రే, కాంతి దీపాలతో అల్లర్ల నిరోధక కవచాన్ని రూపొందించారు. బీహెచ్ఈఎల్‌లోని భారతీయ విద్యాభవన్ విద్యార్థి పూర్ణిత్ రెడ్డి కృత్రిమ మేధస్సుతో దృష్టిలోపం ఉన్నవారికి ఉపయోగపడే పరికరాన్ని రూపొందించారు. ఈ రెండు ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యాయి. సంగారెడ్డిలోని పయనీర్ పాఠశాల విద్యార్థిని రుద్ర శరణ్య గృహ అవసరాల వస్తు రవాణా సాధనాన్ని, అమీన్‌పూర్ వడక్‌పల్లిలోని సిల్వర్ ఓక్స్ పాఠశాల విద్యార్థి ఆయుష్ కుమార్ ఉపాధ్యాయ దృష్టిలోపం ఉన్నవారికి సహాయక పరికరాన్ని రూపొందించారు.

కలెక్టర్ ప్రతీక్ జైన్, డీఈవో ఆర్. రోహిణి విద్యార్థులను అభినందించి, ప్రశంసాపత్రాలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపి, శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- పాఠశాలల్లో బాలల భద్రతపై అవగాహన కార్యక్రమాలు





సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి): బాలల భద్రత, హక్కులు, రక్షణ, సంక్షేమంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో న్యాయమూర్తులు పాల్గొని బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, నేరాల నివారణపై వివరించారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రథమ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి కె. జయంతి, బాలుర ఉన్నత పాఠశాలలో మూడవ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి మాధవి కృష్ణ అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య పెద్దాపూర్, సదాశివపేట పాఠశాలల్లో, అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి దీప్తి బీవీఎం ఉన్నత పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలలపై లైంగిక వేధింపుల నివారణ, మంచి స్పర్శ--చెడు స్పర్శ, వ్యక్తిగత భద్రత, అంతర్జాల మోసాలు, బాలల అక్రమ రవాణా, దోపిడీ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసురక్షిత పరిస్థితులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని న్యాయమూర్తులు పేర్కొన్నారు. పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన బాలలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందిస్తుందని వివరించారు. ప్రతి బాలుడు, బాలిక భద్రంగా, గౌరవప్రదమైన వాతావరణంలో ఎదగాలని ఆకాంక్షించారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

- ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, అక్టోబర్ 26 (జనంసాక్షి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో సంగారెడ్డి డివిజన్‌కు 9, నారాయణఖేడ్ డివిజన్‌కు 2, జహీరాబాద్ డివిజన్ కు 3 ఫిర్యాదులు అందగా,కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 35 ఫిర్యాదులు అందాయని, అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దాలి: అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి):


ఓటర్ల జాబితాలోని తప్పులను గుర్తించి, నిబంధనల ప్రకారం సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ, నోటీసుల విచారణ, పరిష్కార ప్రక్రియ, ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులు లేకుండా చూడాలని తెలిపారు. కొంతమంది ఓటర్ల ఫొటోలు తప్పుగా నమోదైన అంశాలను గుర్తించి, నిబంధనల ప్రకారం సరిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి జారీ చేసిన నోటీసులను పారదర్శకంగా విచారించి, నిర్ణీత ప్రక్రియ ప్రకారం పరిష్కరిస్తామని వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభ్యంతరాలు, సందేహాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన...


ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన వారు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి జయసుధ, బీఆర్ఎస్ నాయకుడు కే. సుదర్శన్ రెడ్డి, బీజేపీ నాయకుడు కెంచి శ్రీనివాస్, టీడీపీ నాయకుడు రాఘవ చౌదరి, సీపీఎం నాయకుడు వెంకట్రామ్ రెడ్డి, ఎంఐఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదికావ్యం రామాయణాన్ని అందించిన ఆదికవి వాల్మీకి



శ్రీరంగాపూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా శ్రీరంగాపూర్‌లోని వాల్మీకి మందిరం వద్ద సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, టీఆర్ఎస్ నాయకుడు పృథ్వీరాజ్ నివాళులర్పించారు. రామాయణం ధర్మం, సత్యం, త్యాగం, మానవతా విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. యువత వాల్మీకి బోధనలను ఆచరించాలని, వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు కౌస్తుభం బిళ్ళ బహుకరణ



మల్దకల్, అక్టోబర్ 26 (జనంసాక్షి): గద్వాలకు చెందిన బాణాల విజయ సారథి, దీపిక దంపతులు 10 గ్రాముల బంగారు కౌస్తుభం బిళ్ళను శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయానికి బహుకరించారు. సోమవారం ఆలయ వ్యవస్థాపక వంశీయుడు ప్రహ్లాదరావు, అర్చకులకు అందజేశారు. స్వామివారి అలంకరణలో ప్రతిరోజూ ఈ బిళ్ళను వినియోగించాలని ఆలయ చైర్మన్ సూచించారు. దాతల కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుతూ శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు.

మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించాలి

- **ఎల్‌నినో పరిస్థితులపై సమీక్షించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 26 (జనంసాక్షి): మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి, ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం, ప్రజా సమస్యలపై సమీక్షించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు.

ప్రత్యేక అధికారులు ప్రతి వారం కనీసం రెండు నుంచి మూడు గ్రామపంచాయతీలను సందర్శించాలని, బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయాలని సూచించారు. మారుమూల గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, క్షేత్రస్థాయి పర్యటనల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు...

ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రానున్న వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. బోరుబావులు, చేతిపంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్లు, కుళాయిల పనితీరును పరిశీలించి నీటి లీకేజీలను అరికట్టాలన్నారు. రానున్న ఐదు నుంచి ఆరు నెలల అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలని, అవసరమైన గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ, ఫామ్ పాండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించాలన్నారు.

నీరు, విద్యుత్ వృథాను అరికట్టాలి....

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో నీరు, విద్యుత్ వృథాను అరికట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరం లేనప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, ఏసీలు నిలిపి వేయాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రతను, అంగన్‌వాడీల్లో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీని తనిఖీ చేయాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందు బాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారా అని పరిశీలించాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ శాఖల మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో ఎ.నిర్మల పాల్గొన్నారు.



గురునానక్ మందిర్ కమాన్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి, అక్టోబర్ 26 (జనంసాక్షి): గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణవాడలో గురునానక్ మందిర్‌కు వెళ్లే మార్గంలో రెండు కమాన్ల నిర్మాణానికి టీపీసీసీ నాయకుడు జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం గురునానక్ మందిర్‌ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మందిర్ ప్రతినిధులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మందిర్ ప్రాంగణంలోని రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలో ఉంచి పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు, గురుదేవ్ సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు

స్ఫూర్తిదాయకం: మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్



మద్దూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లోని విభాగాలు, విధులు, నేరాల దర్యాప్తు, ఆయుధాలు, సీసీ కెమెరాలు, వాకీటాకీల పనితీరును వివరించారు. డయల్ 112 సేవలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను 30 రోజుల్లోగా పరిష్కరించాలి

- **పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి, అక్టోబర్ 26 (జనంసాక్షి): ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను 30 రోజుల్లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు భీమ్య నాయక్, వినోద్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కార వివరాలను అర్జీదారులకు తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సంబంధిత శాఖలకు చెందినవి కాని అర్జీలను ఆయా శాఖలకు పంపించాలని, పరిష్కరించలేని వాటికి కారణాలు వివరించాలని తెలిపారు. సీఎం, మంత్రి ప్రజావాణి పెండింగ్ అర్జీలను కూడా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం జిల్లా ప్రజావాణిలో 36, ఆర్డీవో కార్యాలయ ప్రజావాణిలో రెండు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.



నా రూటే సపరేటు

అతడు తన అధికార దర్పాన్ని వినియోగిస్తూ, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ఆర్థిక వ్యవహారాలలో తలదురుస్తూ, బిల్లులు క్లియర్ చేయవద్దని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేయడం, మీరు నా మాట వినకుంటే, ఇక్కడి నుంచి వెళ్లి పోవాల్సి ఉంటుంది, లేదంటే డిపిఓ ద్వారా మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తా అంటూ, పలువురి పంచాయతీ కార్యదర్శులపై బెదిరింపులకు దిగుతున్నారని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వాపోయారు. అతడి చేష్టలు వికృతంగా, ఇతర సామాజిక వర్గాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులను డామినేట్ చేస్తూ, వ్యంగంగా మాట్లాడడం, అంతేకాదు ఇటీవల కాలంలో మండల పరిధిలోని గంగాయిపల్లి, శభాష్ పల్లి, చండి, పిల్లుట్ల, అల్లిపూర్, రత్నాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేయడం, అది సదరు అధికారి తన అధికారానికి సంబంధించిన అంశం కానప్పటికీ పంచాయతీల ఆర్థిక విషయాలలో జోక్యం చేసుకుంటూ, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తన అనుమతి లేనిదే గ్రామాలలో ఏ పని చేయవద్దని, ఏ ఫైలు కూడా ముందుకు వెళ్లదని, హుకుం జారీ చేయడం పట్ల మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు అతగాడిని ఈ మండలం నుంచి పంపించి మాకు న్యాయం చేయాలనీ ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వినమ్రంగా జిల్లా కలెక్టర్ ను, పంచాయతీ అధికారిని, వేడుకుంటున్నారు.

మర్డి గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

- **ధాన్యం కొనుగోలు కేంద్రం, పంచాయతీ, మహిళా సమైక్య, ఆరోగ్య మందిరం ప్రారంభం**





కల్హేర్, అక్టోబర్ 27 (జనంసాక్షి): నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మర్డి గ్రామంలో సోమవారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.20 లక్షలతో





నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మర్డి గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు కోటి రూపాయలకు పైగా నిధులు కేటాయించిందన్నారు. నల్లవాగు ప్రాజెక్టు నీటిని చివరి ఆయకట్టు ఇందిరానగర్ వరకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎల్‌నినో నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని కోరారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యెన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

కాకతీయ వారసత్వ ఛాయాచిత్ర పుస్తకావిష్కరణలో వనపర్తి ఫోటోగ్రాఫర్‌కు గుర్తింపు

- **'రంగుల కాంతి' చిత్రానికి పురస్కారం...**

వనపర్తి పట్టణంలోని నవీన ఫోటో పార్లర్‌కు చెందిన ఎస్.వి. రమేష్ 2024లో నిర్వహించిన మూడో త్రైమాసిక ఛాయాచిత్ర పోటీలో పాల్గొన్నారు. ప్రకృతి దృశ్యాలు అనే అంశంపై నిర్వహించిన పోటీలో ఆయన చిత్రీకరించిన 'రంగుల కాంతి' ఛాయాచిత్రం ప్రత్యేక ప్రశంసా పురస్కారానికి ఎంపికైంది. ప్రకృతిలోని అందాలు, వెలుతురు మార్పులు, రంగుల సమ్మేళనాన్ని కళాత్మకంగా ఆవిష్కరించిన ఈ చిత్రం ఆయన ఫోటోగ్రఫీ ప్రతిభకు గుర్తింపుగా నిలిచింది.

మూడు రోజుల పాటు ప్రదర్శన...

మాదాపూర్ రాష్ట్ర కళా ప్రదర్శనశాలలో అక్టోబర్ 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో చారిత్రక వారసత్వం, ప్రకృతి అందాలు తదితర అంశాలకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు. ఫోటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారికి, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఈ ప్రదర్శన ఉపయోగపడింది. తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ సునీతా రావులపల్లి, కోశాధికారి కె. విశ్వేందర్ రెడ్డి, కార్యదర్శి బండి వి. రమణ కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. వనపర్తి ఫోటోగ్రాఫర్‌కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం స్థానిక ఫోటోగ్రఫీ రంగానికి ప్రోత్సాహాన్నిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

బాలానగర్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు!



బాలానగర్, అక్టోబర్ 26(జనంసాక్షి): బాలానగర్ మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి కుల సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి కులసంఘాల నాయకులు, ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బెల్ట్ షాపులను మూసివేయాలి



బాలానగర్, అక్టోబర్ 26 (జనంసాక్షి): బాలానగర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని కోరుతూ గ్రామస్తులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తుండటంతో గొడవలు జరుగుతున్నాయని, మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.